07-02-2022 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ఈ చదువు చాలా ఉన్నతమైనది, ఇందులో మాయా రావణుడే విఘ్నాలు వేస్తాడు, అతడి నుండి స్వయాన్ని సంభాళించుకోండి"

ప్రశ్న:- మీ సేవ ఎప్పుడు వృద్ధి చెందుతుంది?

జవాబు:- ఎప్పుడైతే సేవ చేసే పిల్లలైన మీరు పక్కా నష్టోమోహులుగా, యోగయుక్తులుగా అవుతారో, అప్పుడు మీ సేవ వృద్ధి చెందుతుంది. మీరు అందరి ఉద్ధరణ చేసేందుకు నిమిత్తులుగా అవుతారు. 2 - ఎప్పుడైతే పూర్తి నిశ్చయబుద్ధి కలవారిగా అవుతారో, తండ్రి యొక్క ప్రతి డైరెక్షన్ ను అమలులోకి తీసుకువస్తారో, అప్పుడు సేవలో సఫలత లభిస్తుంది.

గీతము:- నేను ఒక చిన్న బాలుడిని... (మై ఏక్ నన్హా సా బచ్చా హూ...)

ఓంశాంతి. బాబా వచ్చి చిన్న-చిన్న పిల్లలకే అర్థం చేయిస్తారు. కొంతమంది చిన్నవారు ఉన్నారు, కొంతమంది మధ్యస్థంగా ఉన్నారు, కొంతమంది పెద్దవారు ఉన్నారు. ఎవరైతే జ్ఞానాన్ని మంచి రీతిలో అర్థం చేసుకున్నారో మరియు అర్థం చేయించగలరో, వారిని పెద్దవారు అని అనడం జరుగుతుంది. ఎవరైతే అర్థం చేయించలేరో, వారిని చిన్న పిల్లలు అని అనడం జరుగుతుంది. చిన్న పిల్లలంటే మరి పదవి కూడా చిన్నదే, ఇదైతే అర్థం చేసుకోవాల్సిన విషయము. మనుష్యులు నీటిలో స్నానాలు చేస్తారు, కుంభ మేళాను జరుపుకుంటారు. ఇప్పుడు కుంభము అనగా సంగమము. సంగమం యొక్క మేళా అయితే ఒక్కటే, అది అతి పెద్దది, దీనిని జ్ఞాన సాగరుడు మరియు జ్ఞాన నదుల యొక్క మేళా అని అంటారు. నీటి నదులైతే చాలా ఉన్నాయి. అవి కూడా అన్నీ సాగరంలోనే కలుస్తాయి. కానీ వాటికి ఇంతటి మేళా జరగదు, బ్రహ్మపుత్ర నది పెద్దది, అది కలకత్తా వైపు సాగరంలోకి వెళ్ళి కలుస్తుంది. అలాగే సరస్వతి, గంగా మొదలైన నదులు చాలా ఉన్నాయి, అవి సాగరంలోకి వెళ్తాయి. నదుల నుండి మళ్ళీ చెరువులు మొదలైనవి తయారవుతాయి. కావున జ్ఞానసాగరుడు ఒక్క శివబాబా అని పిల్లలకు తెలుసు. ఈ బ్రహ్మ కూడా జ్ఞాన నది అయినట్లు. మేళా వీరిది మరియు జ్ఞానసాగరునిది, వాస్తవానికి దీనినే సత్యమైన కుంభము అని అనడం జరుగుతుంది. అన్నింటికంటే పెద్ద మేళా ఇక్కడ జ్ఞానసాగరుని వద్దకు రావడము. ఈ బ్రహ్మపుత్ర అన్నింటికన్నా పెద్ద నది. మొట్టమొదట ఇది వెలువడింది. వీరిదే సంగమము. చివర్లో వెళ్ళి కలుసుకున్నారంటే, తప్పకుండా మొట్టమొదట వారి నుండే వెలువడినట్లు. కావున జ్ఞానసాగరుడి నుండి మొదట వెలువడినవారు ఈ బ్రహ్మ. తర్వాత సత్యయుగంలో మొదటి నంబరులోకి కూడా వీరు వెళ్తారు. సరస్వతి మరియు బ్రహ్మ యొక్క మేళా లేదు. బ్రహ్మపుత్ర మరియు సాగరుని యొక్క మేళా ఉంది. మనుష్యులు కుంభమేళాలకు వెళ్తారు, అక్కడకు వెళ్ళి స్నానాలు చేస్తారు. నదులైతే చాలానే కలుస్తాయి. ఇక్కడకు ఎన్ని జ్ఞానగంగలు వచ్చి కలుస్తాయి. బాబా ఇది చాలా బాగా అర్థం చేయించారు. ఈ నదుల వద్ద ఎవైతే రోజు స్నానాలు చేస్తూ ఉంటారో, ఇప్పుడు దాని నుండి ఎవరు రక్షిస్తారు? తండ్రి అంటారు, ఇవేవీ జ్ఞానగంగలు కాదు, వీటిలోనైతే తాబేళ్ళు, చేపలు అన్నీ స్నానం చేస్తాయి. ఎవరైతే రోజు స్నానాలు చేయడానికి వెళ్తారో, వారికి అర్థం చేయించాలి - మీరు ఇవి చేస్తూ-చేస్తూ నిరుపేదలుగా అయిపోయారు, తీర్థయాత్రలలో మనుష్యులు చాలా ఖర్చు చేస్తారు. ఇక్కడ ఖర్చు యొక్క విషయమైతే లేదు. ఎప్పుడైతే నేను వస్తానో, అప్పుడు, వచ్చి అందరి సద్గతి చేస్తాను. జ్ఞానాన్ని ఇస్తాను. ఏ జ్ఞానము? మన్మనాభవ. నన్ను స్మృతి చేసినట్లయితే, ఈ స్మృతి యొక్క యోగాగ్నితో మీ వికర్మలు వినాశనం అవుతాయి. మీరు పావనంగా అవుతారు. యోగంతోనే మీరు పావనంగా అవ్వగలరు, అంతేకానీ, నీటి స్నానాలతో కాదు. వాస్తవానికి ఇది జ్ఞాన స్నానము. అవి నీటి నదులు, ఇవి జ్ఞాన నదులు, ఇందులో కేవలం బాబాను స్మృతి చేయాలి. దీనిని స్నానము అని కూడా అనకూడదు. ఇక్కడ బాబా, మతాన్ని ఇస్తారు. జ్ఞానంతో సద్గతి జరుగుతుంది. మీరు 21 జన్మల కోసం సద్గతిలోకి వెళ్ళి, మళ్ళీ దుర్గతిలోకి వస్తారు. సతోప్రధానము నుండి సతో, రజో, తమోలలోకి తప్పకుండా రావాలి. ఈ విషయాలన్నీ పిల్లలైన మీరు మాత్రమే అర్థం చేసుకుంటారు మరియు ఇక్కడకు రిఫ్రెష్ అయ్యేందుకు పిల్లలే వస్తారు. కొత్తవారెవ్వరూ రాజాలరు.

తండ్రి అంటారు - నేను పిల్లల ఎదురుగానే వస్తాను. వీరైతే గుప్తమైన తల్లి అయినట్లు. పిల్లలైన మీరు ఎవరి చేతనైనా ప్రదర్శినీ, మేళా యొక్క ప్రారంభోత్సవం చేయిస్తే, వారికి ఎంతోకొంత అర్థం చేయించి, అప్పుడు ప్రారంభోత్సవం చేయించాలి. వారు తప్పుగా ఏదో ఒకటి మాట్లాడడం అనేది జరగకూడదు. వారిని నిలబెట్టేందుకు ఇదైతే తప్పక

చేయించాల్సి వస్తుంది. ఎంతో కొంత అర్థం చేసుకుంటే - ఈ సంస్థ చాలా మంచిది అని, మనుష్యుల నుండి దేవతలుగా తయారుచేసేటువంటిది అని చెప్పగలుగుతారు. కానీ ఇంతగా ఎవరూ అర్థం చేయించరు, అలాగే ఎవరి బుద్ధిలోనూ కూర్చోదు. ఎవరెవరి ద్వారానైతే ప్రారంభోత్సవం చేయించారో, వారు ఏ విషయాన్ని అర్థం చేసుకోలేదు. ఎవరికీ కూడా నిశ్చయం కలగలేదు, ఇంతమంది ఎవరైతే వచ్చారో, వారిలో కూడా కొందరిది సెమీ-నిశ్చయము అని అంటారు. వారు మళ్ళీ వచ్చి ఎంతో కొంత అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తారు. వేలాది మంది అర్థం చేసుకునేందుకు వస్తారు, వారిలో 5-7 మంది వెలువడుతారు, అందుకే కోట్లలో కొద్దిమంది అని అనడం జరుగుతుంది. ఎప్పుడైనా ఏదైనా ప్రదర్శినీ, మేళా మొదలైనవి చేస్తే, 5-6 మంది వెలువడుతారు. లేదంటే కష్టం మీద ఎప్పుడో ఎవరో ఒకరు వస్తారు. చాలా వరకు పాతవారే వస్తూ ఉంటారు. అందులో కూడా కొంతమందికి సగం నిశ్చయం, కొంతమందికి పావు వంతు నిశ్చయం, కొంతమందికి 10 శాతము. వాస్తవానికి స్కూల్ లో పూర్తి నిశ్చయం లేకుండానైతే ఎవరూ కూర్చోలేరు. బ్యారిస్టరుగా అవ్వాలంటే పరీక్షను తప్పకుండా పాస్ అవ్వాలి అన్న నిశ్చయం ఉన్నట్లయితే అర్థం చేసుకుంటారు. ఇక్కడైతే సంశయ బుద్ధి కలవారు కూడా కూర్చుంటారు. మనుష్యుల నుండి దేవతలుగా అవుతామని నెమ్మది-నెమ్మదిగా నిశ్చయం ఏర్పడుతుంది అని భావిస్తారు. ఇక్కడ నిశ్చయం ఏర్పడడానికి కూర్చుంటారు. మళ్ళీ నడుస్తూ-నడుస్తూ దూరమైపోతారు కూడా. 4-5 సంవత్సరాలుగా చదువుకుంటూ-చదువుకుంటూ, మళ్ళీ సంశయం వచ్చినట్లయితే వెళ్ళిపోతారు. ఈ చదువు చాలా ఉన్నతమైనది మరియు ఇందులో మాయా రావణుని విఘ్నాలు కలుగుతాయి. మాయ, అర్థం చేసుకోనివ్వదు. మాయ, పిల్లల చదువులో విఘ్నాలు కూడా వేస్తుంది. ఈ స్కూల్ చాలా అద్భుతమైనది. దిల్వాడా మందిరం కూడా ఎంత మంచి స్మృతిచిహ్నంగా తయారై ఉంది. అది జడమైన మందిరము. ఎవరైతే స్వర్గ స్థాపనార్థం ఒకప్పుడు ఉండి వెళ్ళారో - జగదంబ, జగత్పిత మరియు వారి పిల్లలు, వారి యొక్క జడమైన స్మృతిచిహ్నలే తయారవుతాయి. ఎలాగైతే శివాజీ మొదలైనవారందరూ ఒకప్పుడు చైతన్యంలో ఉండేవారు, ఇప్పుడు వారి స్మృతిచిహ్నాలు ఉన్నాయి. ఇప్పుడు జగదంబ మరియు జగత్పిత చైతన్యంలో వచ్చారు. 5 వేల సంవత్సరాల తర్వాత వారు మళ్ళీ అదే పాత్రను అభినయిస్తారు, వారి చిత్రాలు వెలువడతాయి. తప్పకుండా మొదట్లోనైతే చిత్రాలు ఉండవు. ఈ చిత్రాలు మొదలైనవన్నీ సమాప్తమైపోతాయి, తర్వాత మొదటి చిత్రాలు తయారవ్వడం ప్రారంభమవుతుంది. స్మృతిచిహ్నము కూడా మొట్టమొదట శివబాబాదే తయారవుతుంది. వారి తర్వాత మళ్ళీ త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, శంకరులవి, ఆ తర్వాత ఇప్పుడు మీరు ఎవరైతే సేవ చేస్తున్నారో, వారివి కూడా వెలువడతాయి. అందరూ పతిత-పావనుడిని స్మృతి చేస్తారు. కానీ మేము పతితులుగా ఉన్నాము అని అర్థం చేసుకోరు. వాస్తవానికి సత్యాతి-సత్యమైన జ్ఞానం ఇది, దీనితో సద్గతి లభిస్తుంది. జ్ఞానమైతే గురువు ద్వారా లభిస్తుంది. నీటి నదులు ఏమైనా గురువులా. ఇదంతా అంధశ్రద్ధ. కర్తవ్యాన్ని అర్థం చేసుకోకుండా ఏమీ కూడా పొందలేరు. దర్శనం చేసుకుంటాను... అని అనుకోవడం కాదు. ఇదంతా వ్యర్థము. దర్శనం యొక్క విషయమేమీ లేదు. వీరైతే ఎవరైనా కొత్తవారిని కలవాల్సి ఉంటుంది ఎందుకంటే పెద్దవారి యొక్క శబ్దము పెద్దగా వెలువడుతుంది. కానీ పెద్ద వ్యక్తులు శబ్దము చేయలేరు అనేది గమనించడం జరిగింది. పేదవారు చేయగలరు. అయితే, ఎవరైనా జ్ఞాన ధనంలో కూడా షావుకార్లుగా అయినట్లయితే, శబ్దం చేయగలరు. ఈ నీటి నదులలోనైతే స్నానాలు చేస్తూనే వచ్చారు. ఈ గంగా స్నానంతో సద్గతి లభించజాలదు. పతిత-పావనుడు, సద్గతిదాత అయితే తండ్రి ఒక్కరే, వారు వచ్చి సర్వుల సద్గతి చేస్తారు. తండ్రి అంటారు, సద్గతి అయితే ఒక్క క్షణంలో లభించగలదు. శ్రీమతము చెప్తుంది, నన్ను స్మృతి చేసినట్లయితే అంత మతి సో గతి ఏర్పడుతుంది (అంతిమ సమయంలో ఎలాంటి ఆలోచనలతో దేహం విడిచిపెడతారో, అలాంటి జన్మ లభిస్తుంది). దీనిని యోగాగ్ని అని అంటారు, దీనితో వికర్మలు వినాశనం అవుతాయి, అందుకే తండ్రి అంటారు, నన్ను స్మృతి చేసినట్లయితే సదా ఆరోగ్యవంతులుగా అవుతారు, నేను ఉన్నదే స్వర్గ స్థాపన చేసేవాడిని. ఈ చక్రాన్ని స్మృతి చేయడంతో మీరు చక్రవర్తీ రాజులుగా అవుతారు. తండ్రిని మరియు వారసత్వాన్ని స్మృతి చేయండి. ఇప్పుడు మనం బాబా వద్దకు తిరిగి వెళ్ళాలి. కల్ప-కల్పము తండ్రి ఒక్కసారి మాత్రమే వచ్చి సద్గతి చేస్తారు. వారు సర్వుల సద్గతిదాత. మీరు ఎవరి సద్గతిని చేయలేరు. కావున శివబాబా నుండి ఈ సత్యాతి-సత్యమైన జ్ఞాన గంగలు వెలువడ్డాయి. శివకాశీ విశ్వనాథ గంగ అని అన్నప్పుడు, వారు నీటి గంగ అనుకుంటారు. వారికి అర్థం చేయించాలి. మీరు యోగయుక్తులుగా ఉన్నట్లయితే, సేవ కూడా చేయగలరు. నష్టోమోహులైనటువంటి, మంచి యోగిని ఎవరైతే ఉంటారో, వారు పూర్తి సేవను చేయగలరు. చివర్లో మీ సేవ చాలా జరుగుతుంది. సాధువులు మొదలైనవారిని కూడా మీరు ఉద్ధరించాలి. వారికి అర్థం చేయించాలి - సద్గతిదాత ఒక్కరే, వారే అంటారు - ఇప్పుడు మీరు నన్ను స్మృతి చేసినట్లయితే నా వద్దకు వచ్చేస్తారు అని. ముక్తి అయితే ఒక్క క్షణంలో లభించగలదు. ముక్తి తర్వాత జీవన్ముక్తి అయితే ఎలాగూ ఉంటుంది. ఇవి చాలా అర్థం చేసుకోవాల్సిన విషయాలు. అందరికీ ఒకే విధంగా ధారణ అవ్వగలదు అని కాదు. నంబరువారు పురుషార్థానుసారంగా ధారణ జరుగుతుంది. పాయింట్లు చాలా మంచి-మంచివి ఉన్నాయి. పాయింట్లు కూడా ధారణ

అయినట్లయితే నషా కూడా ఎక్కుతుంది.

బాబా ఎంతో సహజాతి సహజమైన పద్ధతిని తెలియజేస్తారు, అయినా కూడా కొంతమంది రాస్తారు - బాబా, కృప చూపించండి, బాబా, శక్తినివ్వండి అని. అప్పుడు బాబా, వీరు భక్తుని బుద్ధి కలవారు అని అర్థం చేసుకుంటారు. భక్తులైతే చాలామంది ఉన్నారు మరియు అందరూ పతితపావనా రండి, అని పాడుతారు. స్మృతి అయితే అందరూ చేస్తారు, ఓ గాడ్ ఫాదర్, అని అంటారు కానీ అర్థం చేసుకోకపోతే దయ, కృప ఎలా లభిస్తుంది. వాస్తవానికి త్రిమూర్తి వీరు. పైన శివబాబా, తర్వాత బ్రహ్మాకుమార-కుమారీలైతే ఇక్కడ హాజరై ఉన్నారు, స్త్రీ-పురుషులు ఇరువురూ, మేము బ్రహ్మాకుమార-కుమారీలము అని అంటారు. కావున ఇరువురూ సోదరీ-సోదరులు అయ్యారు. మీరు కూడా ప్రజాపిత బ్రహ్మాకు సంతానంగా ఉండేవారు కానీ ఇప్పుడు అలా లేరు. మీకు తెలియదు. పరమపిత పరమాత్మ ప్రజాపిత బ్రహ్మా ద్వారా మనుష్య సృష్టిని రచిస్తారు అని అయితే పాడుతారు, కనుక తప్పకుండా మొట్టమొదట బ్రాహ్మణ ధర్మం ఉంటుంది. ఎప్పుడైతే సృష్టిని రచించడం జరుగుతుందో, అప్పుడు బ్రహ్మాకుమార-కుమారీలు ఉంటారు. ఇక ఆ ధర్మం యొక్క స్థాపన జరుగుతుంది మరియు అనేక అధర్మాల వినాశనం జరుగుతుంది. ఈ సమయంలో మీరు బ్రహ్మాకుమారులు మరియు కుమారీలు, తర్వాత దైవీ కుమార-కుమారీలుగా అవుతారు. ఇక తర్వాత ఒకసారి విష్ణు కుమారులుగా, ఒకసారి ఒకలా, మరోసారి మరోలా జన్మలు తీసుకుంటారు మరియు అలా తయారవుతూ ఉంటారు. ఇప్పుడు మీరు ఈశ్వరీయ కుమారులు, తర్వాత దైవీ కుమారులు... తర్వాత చూడండి, పేర్లు కూడా ఎలాంటివి-ఎలాంటివి పెట్టుకుంటారో - బసర్ మల్, బైగన్ మల్ మొదలైనవి. సత్యయుగంలో ఇటువంటి పేర్లు ఉండవు. ఇప్పుడు బాబా మీకు ఎంత రమణీకమైన పేర్లు పంపించారు. ఇప్పుడు పిల్లలైన మీరు బాబా డైరెక్షన్లను అమలుపర్చాలి. మీ వ్యాపారం కూడా అనంతమైనది. పెద్ద వ్యాపారం చేసినట్లయితే, 21 జన్మల కోసం పెద్ద పదవి లభిస్తుంది. చాలా వరకు పేద అబలలే మంచి వారసత్వాన్ని పొందుతారు. ధనవంతులు పొందరు. ధనవంతులలో కూడా మళ్ళీ స్త్రీలు కొంత పొందుతారు. పురుషులకైతే ధనం పట్ల మమకారం ఉంటుంది. నాది-నాది అని అంటూ ఉంటారు. లౌకిక తండ్రికి వారసులుగా కొడుకులే అవుతారు. ఇక్కడైతే తండ్రి అంటారు - పురుషులు కావచ్చు, స్త్రీలు కావచ్చు, ఇరువురూ వారసత్వాన్ని పొందగలరు. మాతలు ఎక్కువ వారసత్వాన్ని పొందుతారు అనేది కనిపిస్తుంది, అందుకే శక్తి అన్న పేరును తల్చుకుంటూ ఉంటారు. కన్యలు, మాతలు మంచి పదవిని పొందుతారు, అందుకే తండ్రిని కన్నయ్య అని కూడా అంటారు.

ఈ దిల్వాడా మందిరం మీ పూర్తి స్మృతిచిహ్నము. అర్థం చేయిస్తే చాలా నషా ఎక్కాలి. తీర్థ స్థానాలలో ఇంకా ఎక్కువ సేవ జరగగలదు. ఇప్పుడైతే పాయింట్లు చాలా లభించి ఉన్నాయి. సద్గతి అయితే జ్ఞానసాగరుని ద్వారానే జరుగుతుంది, నీటి ద్వారా కాదు. సద్గతిదాత, గీతా భగవంతుడే. అచ్ఛా!

మధురాతి మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. జ్ఞాన ధనములో షావుకార్లుగా అయి తండ్రి పేరును ప్రసిద్ధము చేసే సేవ చేయాలి. పూర్తి నిశ్చయబుద్ధి కలవారిగా అవ్వాలి. ఏ విషయంలోనూ సంశయం రానివ్వకూడదు.

2. తండ్రి నుండి పూర్తి వారసత్వాన్ని తీసుకునేందుకు ''నాది-నాది'' పట్ల ఏ మమకారం అయితే ఉందో, దానిని విడిచిపెట్టాలి. లౌకిక వారసత్వం యొక్క నషాను ఉంచుకోకూడదు.

వరదానము:- ఆశీర్వాదాల రాకెట్ ద్వారా తీవ్ర వేగంతో ఎగిరే విఘ్న ప్రూఫ్ భవ

మాత-పితలు మరియు సర్వుల సంబంధంలోకి వస్తూ, ఆశీర్వాదాల ఖజానాలతో స్వయాన్ని సంపన్నంగా చేసుకున్నట్లయితే, ఎప్పుడూ పురుషార్థంలో శ్రమ చేయాల్సిన అవసరం ఉండదు. ఎలాగైతే సైన్సులో రాకెట్ కు అన్నింటికంటే తీవ్రవేగం ఉంటుందో, అలాగే సంగమయుగంలో అన్నింటికన్నా తీవ్ర వేగంతో ముందుకు ఎగిరేందుకు యంత్రము లేక దాని కన్నా శ్రేష్ఠమైన రాకెట్ ''అందరి ఆశీర్వాదాలు'', దీనిని ఏ విఘ్నము కొద్దిగా కూడా స్పర్శించలేదు, దీని ద్వారా విఘ్నప్రూఫ్ గా అవుతారు, యుద్ధం చేయాల్సిన అవసరం ఉండదు.

స్లోగన్:- పరోపకార భావనతో సంపన్నులుగా అవ్వడమే శ్రేష్ఠతకు ఆధారము.